


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 5 జూన్ 2025 | 12 పేజీలు


### రోగులకు సేవలు అందించడంలో
# నిర్లక్ష్యం సరికాదు

- ఆసుపత్రి పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి
- ఆరోగ్య మహిళను ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, హుజురాబాద్

వైద్య సహాయం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సేవలందించడంలో నిర్లక్ష్యం సరికాదని, వారిలో నమ్మకాన్ని పెంచి ఆసుపత్రిలో మానవత దృక్పథంతో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రం, ఐసియూ, వార్డులు, ఓపి విభాగంలను (మిగతా 2లో)





### ఇండ్ల మంజూరులో రాష్ట్రంలోనే
# రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్

- నిరుపేదల చిరకాల స్వప్నం సాకారం దిశగా ప్రభుత్వ అడుగులు
- శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు
- పేదవారికీ అండగా నిలబడిన ప్రజా ప్రభుత్వం
- లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో కోటి 36 లక్షల సాయం జమ
- మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం
- ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



సూర్య రాజన్న సిరిసిల్ల.

పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు. ఈ చిరకాల స్వప్నం సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. లబ్దిదారులకు ఇసుక ఉచితంగా (మిగతా 2లో)

### ముగిసిన బాలికా
# సాధికారత మిషన్

- యువ కలలకు రెక్కలు ఇవ్వడానికే బాలిక సాధికారత మిషన్
- అంకితభావంతో కష్టపడితే విజయం ఖచ్చితంగా వరిస్తుంది
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూర్య-గోదావరిఖని:

రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం సగర్వంగా నిర్వహించిన బాలిక సాధికారత మిషన్ -2025 ముగింపు వేడుక బుధవారం ఇక్కడి పర్మినెంట్ టౌన్ షిప్‌లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలను ప్రోత్స హించడానికి, ఉద్ధరించడానికి రూపొందించ బడిన ఈ రెసిడెన్షియల్ వర్క్‌షాప్ మంచి ఫలితాలను ఇస్తుంది.



ముగింపు వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్ ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా, రామ గుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళ సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, సెంట్రల్ ఎన్‌బిసి సభ్యుడు బాబర్ సలీం పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)




### అక్రమ కట్టడాలను
# కూల్చివేసిన అధికారులు

సూర్య - మానకొండూర్

- హనుమాన్ ఆలయం వద్ద వెంచర్‌లోని రెండు నిర్మాణాలపై త్వరలో చర్యలు
- 10% లేఅవుట్ భూమిని స్వాధీనం చేసుకుంటాం
- మానకొండూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి

2లో






# ఇండ్ల మంజూరులో రాష్ట్రంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్

**(మొదటి పేజి తరువాయి)**

అందిస్తోంది ప్రభుత్వం. మొదటి దఫాలో ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో రూ. కోటికి పైగా మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది.ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.సొంత ఇల్లు నిర్మించుకోవాలననే ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఈ కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. నాలుగు దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

**- నిర్మాణాలకు ఇసుక ఉచితం**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని ఆయా కంపెనీల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. దీంతో లబ్ధిదారుల నిర్మాణ ఖర్చు మరింత తగ్గనుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.

**- 11 మండలాల్లో మోడల్ హౌస్ లు**

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం, గదులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుగా జిల్లాలోని ఆయా చోట్ల మోడల్ హౌస్ లు నిర్మించాలని ఆదేశాలు జారీ చేసింది.జిల్లాలోని 11 మండలాల్లో మోడల్ నిర్మాణాలను మొదలు పెట్టారు గృహ నిర్మాణ శాఖా అధికారులు. ఆయా ఇండ్లు తుది దశకు చేరుకున్నాయి.

**- కోటి 36 లక్షలకు పైగా సాయం మంజూరు**

జిల్లాలో మొదటి విడుత కింద 1061 ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి అయింది. వీటిలో బేస్మెట్ లెవెల్ లో 105, రూఫ్ లెవెల్ లో 31లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది.

**- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్.**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7828 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్ 1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్ 1,2లో 805 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఇటీవల కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను అభినందించారు.

### రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో



**- కత్తెర లక్ష్మి, 8వ వార్డ్ పెద్దూర్, సిరిసిల్ల మున్సిపాలిటీ**

చాలా ఏండ్లుగా సొంత ఇల్లు కట్టుకోవాలి అనేది చూస్తున్న. మాకు రేకుల ఇల్లు ఉండేది. ఇల్లు కట్టుకునే పరిస్థితి లేక ఆగినం. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో నేను ఇల్లు కట్టుకుంటున్న. బేస్మెంట్ కట్టిన రూ. లక్ష రూపా యలు నా బ్యాంక్ ఖాతాలో పడ్డయి. సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు.

### రెండు లక్షలు పడ్డయి



**- ద్యావ సూర్యమ్మ, వెంకటాంపల్లి, వేములవాడ మండలం.**

నా గూనల ఇల్లు కూలింది. మస్తు ఇబ్బంది పడ్డం. శీనన్నను కలిసి ఇల్లు అడిగినం. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించిండు. ముగ్గు పోసి.. కట్టుకుంటున్న. బేస్ మీట్ అయి, గోడలు లేసినయి. నా బ్యాంక్ అకౌంట్ల రెండు లక్షల రూపాయలు పడ్డయి. నా ఇల్లు కట్టుకునేందుకు సాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.

### పైరవీ అవసరం లేదు



**- సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరి పైరవీ అవసరం లేదు. నాలుగు దశల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమవుతుంది. వీటి కోసం ఎవరినీ సంప్రదించవద్దు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు పూర్తి సహకారం అందిస్తాము. ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకుని రానున్న దసరా దీపావళి పండుగలను నూతన గృహాలలో జరుపుకోవాలని లబ్ధిదారులను కోరుతున్నాను

### ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఇటీవల పర్యటనలో జిల్లాకు అదనంగా 1750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. దీంతో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే అవకాశం వచ్చింది.

# అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు గ్రామ పంచాయితీ పరిధిలో బొల్లం అరుణ అనే మహిళ ఎటువంటి టిజిబిపాస్ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టగా బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీసుల ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను ఎక్స్కావేటర్తో కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే ఉండింటి అరుణ అనే మహిళ ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేశారు. కాగా ఇట్టి అక్రమ నిర్మాణం నిలుపుదలకై గ్రామపంచాయతీ నుండి పంచాయతీ కార్యదర్శి ద్వారా మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ వారు అక్రమ నిర్మాణం ను నిలుపుదల చేయలేదని, మానకొండూర్ పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోలీసు బందోబస్తుతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. అదేవిధంగా మానకొండూరు మండల కేంద్రం లోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న వెంచర్లో నిర్మిస్తున్న రెండు ఇండ్ల



నిర్మాణాల విషయంలో నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న వాటిపై కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ పేరిట 10% భూమి రిజిస్ట్రేషన్ చేశారని కానీ ఇంత వరకు భూమి హద్దులను చూపలేదని చెప్పారు. త్వరలోనే సర్వేయర్ తో భూమిలో కొలిపించి హద్దులు ఏర్పాటు చేసుకొని జిపి కి 10% లేఅవుట్ భూమిని స్వాధీనం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి గ్రీన్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి తెలిపారు.

# రోగులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం సరికాదు

**(మొదటి పేజి తరువాయి)**

సందర్శించారు. నవజాత శిశువుల వార్డును సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులను పరిశీలించి గర్భిణి, బాలింతలతో మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు.అనంతరం ఆసుపత్రి లోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి లో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నెలవారి నివేది కలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి, షుగర్, థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ లు మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిహెచ్ డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. నారాయణరెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ రమేష్, జమ్మికుంట సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి డిఎంహెచ్వో డాక్టర్ చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాలికా సాధికారత మిషన్

**(మొదటి పేజి తరువాయి)**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యువ కలలకు రెక్కలు ఇవ్వడానికే బాలిక సాధికారత మిషన్ కార్యక్రమాన్ని ఎన్టీపీసీ యాజమాన్యం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం యొక్క ప్రశంసనీయమైన చొరవ - బాలికా సాధికారత మిషన్ వర్క్షాప్%-%2025 అని అభినందించారు. వివిధ ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా సమాజం యొక్క సమగ్ర అభ్యున్నతికి సంస్థ యొక్క నిరంతర ప్రయత్నాలను కూడా ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా బాలికలకు ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. బాలిక సాధికారత మిషన్ యొక్క సారాంశాన్ని సంగ్రహించే ఈవెంట్ సందర్భంగా ప్రత్యేకంగా క్యూరేటెడ్ మ్యూజిక్ వీడియో ను ప్రదర్శించారు. ఇది వర్క్షాప్ అంతటా చేపట్టిన విస్తృత శ్రేణి కార్యకలాపాలను అందంగా ప్రదర్శించింది. ఈ కార్యక్రమం ద్వారా యువతుల జీవితాల్లో విశ్వాసం, దృక్పథం, ఉద్దేశ్యాన్ని ఎలా కలిగిస్తుందో చక్కగా వివరించింది. ఈ ఉత్సాహాన్ని జోడిస్తూ శిక్షణ పొందిన బాలికలు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, కరాటే ప్రదర్శనలు, యోగా ప్రదర్శనలు, ప్రసంగాలు, బేటీ బచావో, బేటీ పఢావో యొక్క శక్తివంతమైన సందేశం చుట్టూ కేంద్రీకృతమై ఆలోచింపజేసే స్కిట్లతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 28 రోజుల రెసిడెన్షియల్ వర్క్షాప్లో పాల్గొన్న 120 మంది బాలికల పురోగతి, పరివర్తనపై ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత తన ముఖ్య ప్రసంగంలో ప్రగాఢమైన గర్వాన్ని వ్యక్తం చేశారు. మిషన్ విజయం వెనుక సమిష్టి కృషిని గుర్తిస్తూ, లేడీస్ క్లబ్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, సహాయక సిబ్బంది యొక్క అచంచలమైన అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. ఈ వర్క్షాప్లో ఆంగ్లం, హిందీ, గణితం, సైన్స్, కంప్యూటర్ అక్షరాస్యతతో సహా విద్యావేత్తలపై నిర్మాణాత్మక సెషన్లు, అలాగే జీవన నైపుణ్యాలు, నృత్యం, కరాటే, యోగా మరియు ఆరోగ్య అవగాహనపై దృష్టి సారించే కార్యకలాపాలు ఉన్నాయి. ప్రత్యేక నిపుణుల నేతృత్వంలోని సెషన్లు ఋతు పరిశుభ్రత, పోషకాహారం, వ్యక్తిగత భద్రత, సమయ నిర్వహణ, వృత్తిపరమైన అవగాహన వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేశాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులకు చెందిన అన్ని విభాగాల జిఎంలు, ఇతర ఉన్నతాధికారులు, దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 5 జూన్ 2025 3


### ఘనంగా కందికట్కూరు

# ఎల్లమ్మతల్లీ జాతర ఉత్సవాలు

**- బోనాలు, వాహనాల ప్రదక్షణలు - పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని కందికట్కూరులోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర ఉత్సవాలు ఘనంగా కొన సాగాయి. బుధవారం గ్రామ మాహిళలు బోనా లు నెత్తిన పెట్టుకోని దప్పు సప్పుల్ల మధ్య మహి ళలు పునకాలతో నృత్యాలు చేస్తూ ఆలయం వరకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు



తీర్చుకున్నారు.వాహనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కలు సమర్పించారు.

**- జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

మండలంలోని కందికట్కూరు గ్రామం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయ ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎల్లమ్మ తల్లీ చూపు తెలంగాణ ప్రజలపై వుండా లని, ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండి రైతుల ఇంట్లో సిరుల పంటలు వుండేలా చూడాలని ఎల్లమ్మ తల్లీని వేడుకున్నట్లు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు యాస తిరుపతి, మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు ముత్యం అమర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించొద్దు

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దళారులను ఆశ్రయించొద్దని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేం దర్ రెడ్డి కోరారు. బుధవారం సిరిసిల్లలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది బిఆర్ఎస్ నాయకు లు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ, రాజీవ్ యువ వికాసం పథకం అందేలా చూస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిం దన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు డబ్బులు ఇవ్వాలంటూ బిఆర్ఎస్ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు అర్హులను నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తున్నామని, ఎవరు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్ల పురోగతి లో రాజన్న సిరిసిల్ల జిల్లా ముందు వరుసలో



ఉందని, ఇటీవలే పండుగ వాతావరణం లో ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ 10 సంవ త్సరాలు చేపట్టలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాల నలో రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కార్డులలో పిల్లల,కొత్త కోడళ్ల పేర్లు నమో దు చేసుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవ త్సరాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందన్న ఆయన,పరిపాలన మొత్తం అవినీతి మయంగా కొనసాగిందన్నారు. కేసీఆర్ పదేళ్లలో చేసిన ఎనిమిది లక్షల కోట్లకు కాంగ్రెస్ ప్రభు త్వం వడ్డీలు కడుతుందని వెల్లడించారు. బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకే నానానికి భిన్న పార్శ్వాలని తాను మొదటి నుంచి చెబుతున్న విషయం ఇప్పుడు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలతో నిజమైందని కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం అవి నీతిపై విచారణ చేపడితే తప్పేందని ప్రశ్నించిన కేకే మహేందర్ రెడ్డి, కెసిఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతి మొత్తానికి అవమానం జరిగిం దంటూ కవిత వ్యాఖ్యానించడాన్ని ఖండించారు. తెలంగాణ జాతి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, కత్తెర దేవదాస్, యెల్లే లక్ష్మీనా రాయణ, ఆడెపు చంద్రకళ, గోనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణలో
## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- చందుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రమేష్**

**సూర్య, చందుర్తి**

శాంతి భద్రతలో పరిరక్షణలో మండలం లోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బుధవారం రోజున చందుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జిల్లెల్ల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశానుసారం చందుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో చందుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టినట్లు, ఈ స్టేషన్లో రెండవసారి ఎస్సైగా విధులలో చేరినట్లు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలు సహకరించాలని ఎన్నికలు సజావుగా జరి గేలా ప్రతి ఒక్కరుసహకరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.




### ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో జడ్ పి మాజీ వైస్ చైర్మన్

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని కందికట్కూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర ఉత్సవాలు కొనసాగగా బుధవారం జడ్ పి మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు తూటి పర్శరాములు, రాజిరెడ్డి, బత్తిని విప్లవ్, దోమ్మాటి శ్రీనివాస్, నాయకులు గుంటి మధు, శేఖర్ పాల్గొన్నారు.



### నేతాజీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల లోని నేతాజీ డిగ్రీ కళాశాలలో టెక్ బ్రిక్స్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవను డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు ఏదైనా డిగ్రీ పాస్ అయ్యి ఉండాలని, టైపింగ్ లో మంచి నైపుణ్యం కలిగి ఉండడంతో పాటు 25 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని వారు వెల్లడించారు. విద్యార్థులను టైపింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ చేయడం జరుగు తుందని తెలిపారు.ఎంపికైన వారికి నెలకు 20 వేల నుండి 25 వేల వరకు జీతం ఇవ్వబడునని, అభ్యర్థులు హైదరాబాదులో పని చేయవలసి ఉంటుం దని వారు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల ఆరవ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేతాజీ డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు నేరుగా హాజరుకావాలని వారు తమ ప్రకటనలో కోరారు.

## యోగాపై అవగాహన పెంచుకోవాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**

అంతర్జాతీయ దశాబ్ది యోగ ఉత్సవాల సందర్భంగా బుధవారం సిరిసిల్లలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో యోగాసనాల పోటీలు నిర్వహించారు. ఇందులో అన్ని వయసుల వారు పాల్గొ న్నారు.ఆరు సంవత్సరాల విభా గంలో బొల్లాజీ షణ్ముఖి 85 సంవత్స రాల విభాగంలో పోచవేని లక్ష్మీ పాల్గొని మొదటి స్థానంలో నిలిచారు. యోగా భ్యాసంలో 8 పదుల వయస్సులో పాల్గొ ని అందరిని ఆశ్చర్యపరిచారు. పోచవేని లక్ష్మీ యోగాసనాలు చేసి అందరికీ యోగాపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎం తిరు పతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్ అధ్యక్షులు వద్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులఖాతాలో బోనస్ వేయాలని
## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ శ్రేణులు

**సూర్య, చందుర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కి 500 రూపాయల బోనస్ ఇస్తానని ప్రకటించి ఇప్పటి వరకు ఎలాంటి బోనస్ ఇవ్వనందున వెంటనే రైతుల ఖాతాలో బోనస్ వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలోమండలబీజేపీ శ్రేణులు స్థానిక తహసీల్దార్శ్రీనివాస్‌కి వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, సీనియర్ నాయకులు చిలుమల హన్మయ్య చారి, చింతకుంట గంగాధర్,చింతకుంట సాగర్,మర్రి మల్లేశం, సిరికొండ తిరుపతి,మర్రి రాజు, బోరకాయ తిరుపతి,తిప్పని భూమేశం,మర్రి లక్ష్మయ్య రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**- 40 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రం లోని షాదీఖానాలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ అనారోగ్య కారణాలతో 40 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ. 11 లక్షల 65వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ పేద లకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరి శెట్టి తిరుపతి, నాయకులు మల్యాల రాజవీర్, అక్క పెల్లి బాలయ్య, కూడేల్లి ప్రవీణ్ కుమార్, ఎడబోయిన ప్రభాకర్, అజ్మీర్ భాస్కర్ నాయక్, నుశ్ర త్తుల్లా, దేశెట్టి శేఖర్, బంగ్లా రాజు గౌడ్, సంగం రాజులు,లక్కం నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.





ఆధ్యాత్మిక కార్యక్రమాలతో...

# ధ్యాన మందిరం కొనసాగించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ధార్మిక కార్యక్రమాలను కొనసాగించాలని అన్నారు. బుధవారం ధ్యాన మందిరం నిర్మాణం చివరి దశకు చేరుకున్న సందర్భంగా కొద్ది రోజుల్లో పూర్తి కానున్న నేపథ్యంలో మంచి రోజును పుంస్కరించుకొని పుణ్యావాచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వీధి కుటుంబ సభ్యునిగా తనకెంతో ఆనందంగా ఉందని బ్రాహ్మణులలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి విద్యా మందిరం ఉపయుక్తంగా ఉంటుందని నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపినారు. అంతేకాకుండా ధ్యాన



మందిరము ఈశాన్య భాగంలో ప్రాచీనమైన ఇంటి నిర్మాణం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే దాన్ని తొలగించడానికి సంబంధిత అధికారులకు తెలియజేసి శిథిలావస్థ నిర్మాణాన్ని తొలగించాలని రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా నిర్మాణ తొలగింపుకై కలెక్టర్‌కు సమాచారం అందించి మున్సిపల్ సిబ్బందితో ఈవో సురేందర్ ఎండోమెంట్‌పై అధికారులకు తెలియజేసి శిథిలావస్థ శిథిలాలను తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైదిక క్రతువులో పాల్గొని బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని పొందారు. మునుముందు ధ్యాన మందిరంకు కావలసిన అవస్థాపన సౌకర్యాల కోసం తనవంతు కృషి చేయగలనని, బ్రాహ్మణ బంధువులు అందరూ కూడా దాతల సహకారం పొంది ధ్యాన మందిరం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శ్రీనివాస్ మోతే ఉమాకాంత్ శర్మ, మందిరం భారవి శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్, శ్రీధర గణపతి, పార్థసారథి శర్మ, వేణుగోపాల్, శ్రీనివాస్, కార్తీక్, కిరణ్, ఈవో సురేందర్, వార్డు నాయకులు అనుమల్ల రఘు, భాస్కర్ శర్మ, రాజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అరటి సాగుకు రైతులను ప్రోత్సాహించాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అరటి సాగుకు రైతులను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అరటి రైతులకు, వ్యాపారస్థులకు మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రేడర్స్ నుండి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి కొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని, రైతులు నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తే ఎన్ని టన్నులైన కొనడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. దేశంలో మహారాష్ట్రలోని జల్గామ్ గ్రామంలో నాణ్యమైన అరటి పండిస్తున్నారని, విదేశాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. అరటి రైతులు



మాట్లాడుతూ మార్కెట్‌కి అను గుణమైన రకం పండించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, జల్గామ్ లోని అరటి రైతుల క్షేత్ర సందర్శన చేపట్టాలని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి కొత్త రైతులను అరటి పండించడానికి గుర్తిస్తామని, సాగు చేసే రైతులకు నాణ్యమైన ఉత్పత్తిని సాధించడానికి ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి రూ. 16800 సబ్సిడీ అందిస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతు కొంత మంది అరటి రైతులకు మహారాష్ట్ర లోని జల్గామ్ లో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, జిల్లాలో 1500-2000 ఎకరాలలో అరటి సాగును పెంచాలని, ప్రభు త్వం ద్వారా రైతులకు సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికా రులు, ఢిల్లీ, మహారాష్ట్ర, జగిత్యాలకు చెందిన అరటి ట్రేడర్స్, రైతులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

## - జిల్లా సెర్ప్ ఎపిడి చరణ్ దాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళా సంఘాలకు సంబందించి సెర్ప్ ద్వారా అమలు అవుతున్న ఆయా



కార్యక్రమాలు వేగవంతం చేయాలనీ జిల్లా సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ అన్నారు. బుధవారం వివోఏల సమీక్ష సమావేశం జగిత్యాల రూరల్ మండలం సెర్ప్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి రుణాలు అందివ్వడం వాటి ద్వారా ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేసేలా ప్రణాళికలు అమలు చేయాలనీ తద్వారా మహిళలు కోటీశ్వరులు అయ్యేలా చూడాలనీ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యమాలు విజయవంతం చేయాలనీ అన్నారు. ప్రతి సభ్యురాలు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందేలా చూడాలని, గ్రామ, మండల సమాఖ్య ల అడిట్ పూర్తి చేయించాలని, స్కూల్ డ్రెస్సులు సకాలంలో అందేలా చూడాలని, ఉల్లాస్ అప్ సర్వే చేయాలనీ అలాగే కొనుగోలు కేంద్రాలు ముగిసినందున టాబ్ డేటా పూర్తి చేయాలనీ అన్నారు. మండల పరిషత్ యం.పి.ఓ.వాసవి, మెడికల్ ఆఫీసర్ సౌజన్య, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రాంనారాయణ, ఎపియం వి.గంగాధర్, సి.సీ.లు పి.గంగారం, బి. రవీందర్, బి. మరియా, అసిస్టెంట్ మేనేజర్లు రాణి, సాహిత్య, ఆయా గ్రామాల వి.ఓ.ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గంగమ్మ తల్లి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్, బిగ్ బజార్, బోయవాడ, పురానిపేటలో గంగమ్మ తల్లి బోనాలను బుధవారం ఘనంగా నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, నాయకులు, ప్రజలు



పాల్గొన్నారు. ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు.

# గంగమ్మ తల్లికి మాజీ జెడ్పి చైర్ పర్సన్ పూజలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్, బీట్ బజార్, బోయవాడ, పురానిపేట గంగమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉప్పరిపేట్ గంగమ్మ తల్లి దేవాలయంలో



జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక, ప్రవీణ్, BRS నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అనురాధ అరుణ, జుంబర్తి శంకర్, గుమ్ముల అంజయ్య, గంగపుత్ర సంఘ కుల నాయకులు కట్లకుంట శంకర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల నియోజక వర్గం పరిధిలోని సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన 24 మంది లబ్ధిదారులకు 6 లక్షల 15 వేల 500



రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణం లోని 4 వార్డులో 30 లక్షల నిధులతో సీసీ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ



కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్‌లు క్యా దాసు నవీన్, ఏఈ అనిల్, మాజీ చైర్మన్, గిరి నాగభూషణం, పురుషోత్తం రావు, బాలే శంకర్, క్యాదసు నాగయ్, శరత్ రావు, నారాయణ రెడ్డి, ముస్కు ఎల్లారెడ్డి, రమేష్, సత్యనారాణ రెడ్డి, చంద్రయ్య, ఏఓ శ్రీనివాస్, టిఎంసి రజిత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలి

**సూర్య మేడిపల్లి**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు వెంటనే రైతులకు 500 వందల రూపాయల బోనస్సు ఇవ్వాలని, రైతులకు పెట్టుబడి సాయం కోసం ఇచ్చే ఎకరానికి 15 వేల రైతు భరోసా రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని, రైతులకు సంబంధించిన పనిముట్లను సబ్సిడీ కింద రైతులకు వెంటనే అందించాలని కోరుతూ మేడిపల్లి మండల బిజెపి పార్టీ ప్రెసిడెంట్ చిట్యాల సురేష్ స్థానిక మేడిపల్లి తాసిల్దార్‌కు బుధవారం రోజు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, బత్తుల రమేష్, హనుమంత చారి, చంద రమేష్, కట్ట విష్ణు, సత్యనారాయణ, భూమేష్, యువ మోర్చా మండల ప్రెసిడెంట్ గోస్కి మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 5 జూన్ 2025 5


## ముందస్తు ఖరీఫ్ పంటల ప్రణాళికపై అవగాహన

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలము, గంగారం, పెగడ పల్లి, ఊష్ణపల్లి గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముందస్తు పంటల ప్రణాళికలో భాగంగా వానా కాలంలో వేసుకోవలసిన వ్యవసాయ, ఉద్యాన పంటలు పాడి పశువులో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం జూన్ 12వ వరకు వివిధ మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్నందున రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని రానున్న వానాకాలంలో వేస్తున్న పంటలపై అవగాహన పెంచుకోవాలని, శాస్త్రవేత్తలను అడిగి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భాస్కరరావు మాట్లాడుతూ రైతు సోదరులు అధిక ఆదాయానిచ్చే పంటలైన కూరగాయలు, పూలు సాగు చేయాలని సూచించారు. ఉద్యాన పంటల సాగులోని మెలకువలు, అధిక దిగుబడి నిచ్చే రకాలు, వంగడాలు, చీడపీడల యజమాన్యం గురించి వివరించారు. సుస్థిర ఆదాయం కోసం రైతులు సమగ్ర పంట ప్రణాళికను సిద్ధం చేసు కోవాలని సూచించారు. తదనంతరం డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఇన్స్టి ట్యూట్, హైదరాబాద్ నుంచి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్ నిరంజన్ మాట్ల డుతూ వ్యవసాయంతో పాటు పాడి పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకలను కూడా పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని వాటి మెలకువలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి డి. నాగార్జున మాట్లాడుతూ వ్యవసాయంలో అమల వుతున్న పథకాలు, పంటలు, విత్తనాల గురించి అవగాహన కల్పించారు. ఉద్యాన అధికారి మహేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో అమల వుతున్న వివిధ రకాల సబ్సిడీలు, ఆయిల్ పంట సాగులపై వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి తిరుపతిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, రైతు సోదరులు, మహిళా రైతులు పాల్గొన్నారు.





## జయరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం

### - సి అండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్

సూర్య సెంటినరీ కాలనీ

సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం అని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని అందించే కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కోటి రూపాయల నగదు అందుకున్న సందర్భముగా సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జయరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రజాకవి జయరాజ్ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులకు అందించిన నగదు బహుమతికి ఎంపిక కావడం సింగరేణీయులందరికీ గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయరాజ్‌కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. జయరాజ్ సింగరేణిలో ఫిట్టర్‌గా ఉద్యోగంలో నియామకమై, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నెల రోజులు చేసిన సమ్మెలో పాల్గొన్నారని, ఎవరు ప్రలోభ పెట్టినా జయరాజ్ తన పంథా వీడలేదు అని తెలిపారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమకారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి. ఎం.సుభాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్స్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పా&పి&పి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటచారి, జిఎం(వెల్ఫేర్) & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ హెచ్ఓడి & సింగరేణి సూపర్ బజార్ ఎండి.ఏజీఎం మురళీధర్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## జాగృతి నాయకుని అరెస్టు, విడుదల

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన తెలంగాణ జాగృతి నాయకుడు గూడెపు కిరణ్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేసి విడుదల చేశారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌ను విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజాంబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసిస్తున్న ధర్నాను విచిన్నం చేయడానికి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని కిరణ్ ఆరోపించారు. మహా ధర్నాకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం సోచనీయమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.



## ప్రకృతి వ్యవసాయం పై రైతులు అవగాహనా సదస్సు

సూర్య ఎలిగేడు

ఎలిగేడు రెవి న్యూ గ్రామం పరిధిలోని లలిత పల్లిలో బుధవారం ప్రకృతి వ్యవ సాయం ఆసక్తి ఉన్న రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తమ పేర్ల నమోదుతో పాటు ఎకరం భూమి నుండి మట్టి శ్యాంపిల్ తేవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి తెలిపారు. జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ఎఫ్ఎన్ఎం) భాగంగా ఒక్కో రైతు ప్రకృతి వ్యవసా యంపై మక్కువ ఉంటే రైతు వేదిక లో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ సిజన్ 2025 వానా కాలం నుండి ప్రారంభం అవుతుందన్నారు. మంచి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సురేష్, రైతులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎంపీ వంశీకృష్ణ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



ఏడాదిలోనే పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడంలో తనదైన శైలి ప్రదర్శించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎంపీ పని తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ ఎంపీగా గెలిచి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎంపీలకు భిన్నంగా గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలతో సన్నిహితంగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. కరోనా టైంలో నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను మంచిర్యాల, పెద్దపల్లి, రామగుండం, ఓదెల స్టేషన్లలో నిలిచేలా కృషి చేశారని, జాతీయ రహదారుల పనుల వేగవంతం కోసం ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నారన్నారు. సింగరేణి కార్మికుల, ఎన్ టి పి సి కార్మికుల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడారని గుర్తు చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పదివేలకు పెంచేలా సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్, సయ్యద్ సజ్జద్, భూమయ్య, శ్రీనివాస్, రాజేశం, ఫయాజ్, రవి, రాజేష్, నాగరాజ్, దేవేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో యువకుడు మృతి

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన గడ్డం రాకేష్ 25 బుధవారం గుండె నొప్పితో మృతి చెందారు. మంగళవారం రాత్రి భోజనం చేసి పడుకున్న రాకేష్ అర్ధరాత్రి ఒక్కసారి గా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. రాకేష్ మృతితో మల్యాల గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఇటీవల యువకులు చాలామంది గుండె నొప్పితో మృతి చెందడం బాధాకరమైన విషయమని పలువురు పేర్కొంటున్నారు. బాధిత కుటుంబ సభ్యులను స్థానిక ప్రజా ప్రతినిధులు పలువురు, మండల నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మంథని పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం

సూర్య మంథని



మంథని పోలీస్ స్టేషన్లో బక్రీద్ పండగ సందర్భంగా పీస్ కమిటీ సభ్యులతో సిఐ బి.రాజు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంథని సీఐ రాజు గౌడ్ మాట్లాడుతు, బక్రీదు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరు కూడా సహకరించాలని పీస్ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు,మంథని ఎస్సై రమేష్, రామగిరి ఎస్సై చంద్రకుమార్, ముత్తారం ఎస్సై నరేష్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతల స్వీకరణ

సూర్య సెంటినరీ కాలనీ



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా నియమితులైన సి.ఆర్.భాను ప్రసాద్ రావు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుకు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.


# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు -ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**

**- ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో -ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణ జివిఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు .కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది



కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రి స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన పోసిటింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలి

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని పెద్దపెల్లి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడేపు జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాండవులగుట్ట సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి పలువురు బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని నిరసిస్తూ కాల్వ శ్రీరాంపూర్- సుల్తానాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి



కూడా డబుల్ బెడ్ రూమ్ లు అందించిన పాపన పోలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు మొత్తం చెట్ల పొదలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ లోను పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారిపోయాయన్నారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ప్రతి గ్రామానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలోని నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లోజు వెంకటేశ్వర్లు, చల్లా చంద్రమౌళి, ఎండి రఫీ, జెంజర్ల సుందర్ రాజు ,నాంపల్లి కొమురయ్య, రాగుల రాజకుమార్, సల్వాల బాలకృష్ణ ,సిద్ధం వైకుంఠం, కోడూరి ఆంజనేయులు, ఆళ్ల తిరుపతిరెడ్డి, చిక్కుల శివకుమార్, జంగా కిరణ్ రెడ్డి, పంజాల రవీందర్ గౌడ్, ఓట్టే సతీష్ , కాల్వ రాధాకృష్ణారెడ్డి, రామగిరి మహేందర్, బద్రి, కటకం సాయి, మామిడి రాజకుమార్ ,తాత రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తహసీల్దార్ ఫారుఖ్**

**సూర్య, ఇల్లంతకుంట**




భూభారతి 2025 చట్టం అమలులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఫారుఖ్ అన్నారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్, జవారిపేట గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు కొనసాగాయి.ఈ సందర్భంగా భూయజమానుల భూమి రైతుల తమ రికార్డు లో తప్పు లు వుంటే అర్హత కలిగి వుంటే సరిచేసే అవకాశం వుంటుందని రైతులు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. జవారిపేట, తిప్పపూర్ గ్రామాల్లో రైతులు సమస్యలపై అర్జీలు చేసుకోగా అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,ఆర్ఐ లు సురేష్, శశి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## గాలిపల్లి బిసి హాస్టల్ వార్డెన్ కు సన్మానం

**పదిలో ఉత్తీర్ణత 100 శాతం**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలుర వసతి వార్డెన్ ఎండి. రాజమహ్మద్ ను బి సి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెకరేటరీ ఎన్. శ్రీధర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయదేవి లు హైదరాబాద్ లో మంగళవారం సన్మానించారు.పదవ తరగతి 2024-25 సంవత్సరంలో హాస్టల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా విద్యార్థుల చదువుకు అనేక రకమైన వసతులు కల్పిస్తూ, నాణ్యమైన విద్య,భోజనం అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చేరేలా, వసతి గృహాల్లో చేరేలా ప్రోత్సాహం వుండేలా చూడాలని తల్లిదండ్రులను, గ్రామస్తులను కోరారు.

## ఆర్జీ-2 ఏరియాను సందర్శించిన రీజియన్ సేఫ్టీ జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ను ఆర్జీ రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పైన, రక్షణ పరమైన చర్యలపైన చర్చించి పలు సూచనలు చేశారు. ఆర్జీ రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా ఏరియాకు వచ్చిన సుంకరి మధుసూదన్ ని ఏరియా ముఖ్య అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ఏరియా సేఫ్టీ అధికారి ఎస్ సంతోష్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి అనిల్ కుమార్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం పర్చేజ్ పండరీనాథ్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీత మరియు మేనేజ్మెంట్ ట్రైనీ ఐటీ అశ్వనీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి లారీలను అడ్డుకున్న కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపుర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని ఊర చెరువు నుంచి గత వారం రోజులుగా చెరువు లో మట్టి ని పర్మిషన్ పేరిట మట్టిని తరలిస్తున్నారని, వందల లారీలు రావడంతో రోడ్లు ధ్వంసమై దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తులు మట్టి లారీలను అడ్డుకున్నారు. మట్టి లారీల రవాణాతో రోడ్డుపై విపరీతమైన దుమ్ము లేచి ప్రయాణికుల కళ్ళలో పడి ఎదురుగా వస్తున్న వాహనాలు అగుపడక ప్రమా దాలు జరుగుతున్నాయని శ్రీరాంపూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. అదే కాకుండా హద్దు అదుపు లేకుండా అధిక లోడుతో రవాణా చేయడంతో ఎక్కడికక్కడ రోడ్డు చెడిపోతున్నాయని, లారీలు అతివేగంతో వెళ్లడంతో రోడ్ల వెంట ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్లపై నీటిని కొట్టకపోవడంతో విపరీ తమైన ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా మట్టి రవాణాను నిలిపివే యాలని వారు వేడుకుంటున్నారు. పెగడపల్లి నుండి వస్తున్న ఖాళీ లారీ అదే గ్రామానికి చెందిన పత్తి రాజిరెడ్డిని ఢీకొట్టడంతో స్వల్ప గాయాలు అయినట్టు బాధితుడు పేర్కొన్నాడు. డ్రైవర్ లారీని పెగడపల్లి న ఆపకపోవడంతో లారీ వెంబడించి కాల్వ శ్రీరాంపూర్ లో పెగడపల్లి గ్రామస్తులు పట్టుకున్నారు.సంఘటన స్థలానికి కాల్వ శ్రీరాంపూర్ ఏ ఎస్ఐ నీలిమ చేరుకొని గ్రామస్తులకు నచ్చ చెప్పారు.మట్టి తరలింపు నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తారుపెల్లికి చెందిన 15 మంది వ్యక్తుల బైండోవర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి డి పి ఈ ఓ మహిపా ల్ రెడ్డి, సుల్తానాబాద్ ఎక్సైజ్ సిఐ గురునాథ్ ఆదేశాల మేరకు, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైలు వెంకటేష్ , కె ఎస్ ఎస్ ఎన్ రాజు, చిరంజీవి, వెంకటేశ్వర రావు, పావని లుకాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపెల్లి గ్రామంలో నాటు సారా యి తయారు చేస్తు , సరఫరా చేస్తూ, పట్టుబడిన వారందరినీ, మొత్తంగా 15 మంది వ్యక్తులను బుధవారం కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ ఇక నుండైనా మండల పరిదిలో ఎవరూ కూడా గుడుంబా అమ్మినా, రవాణా చేసిన తయారు చేసినా చట్టరీత్య నేరమని, ఇట్టి వారిపైన కఠిన చర్యలు ఉంటా యని, హెచ్చరించారు. కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ జగదీశ్వరరావు మాట్లాడుతూ బైండోవర్ అయి కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే ఒక లక్ష రూపాయల జరిమానా లేదా జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు,అలాగే గుడుంబాకి సంబంధించి సమాచారం ను ఎక్సైజ్ సీఐ సుల్తానాబాద్. 8712658819నంబర్ కి సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గర్రేపల్లి శంకర్ సిబ్బంది కొండల్ రావు, వాజీద్, రవీందర్,రమేష్, ప్రశాంత్, శ్రీలత, వెంకటేష్, సంతోష్, స్వప్న, సుమలత, ప్రీతం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న పెరకపల్లెలో

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### - 6 న పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు - ఆలయం వద్ద కొనసాగుతున్న హెూమం కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి / సైదాపూర్**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లె గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయం వద్ద రెండు రోజులుగా హెూమం కార్యక్రమాలు,కుంకుమ పూజలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈనెల 5న గురువారం ఉదయం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 6న పోచమ్మ బోనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకుర్తి సుబ్రమణ్య శర్మ చేతుల మీదుగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోతరాజు శ్రీనివాస్, ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రముఖ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్,లచ్చయ్య, మల్లేశం, వేణు, వేణుగోపాల్, శ్రీనివాస్, లచ్చయ్య, కరుణాకర్, కనకయ్య,ఐక్యోజ్ కుమార్,నాగభూషణం, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 35 లేదా 36 డివిజన్‌లలో కార్పొరేటర్‌గా పోటీకి సిద్ధం

### - జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు మహమ్మద్ అజీమ్

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ నగర పాలక సంస్థ కార్పొరేటర్‌గా బరిలో ఉంటానని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాష్ట్ర రవాణా & బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆస్సిసులతో కొత్తగా ఏర్పాడనున్న 35లేదా 36 డివిజన్ లల్లో కార్పొరేటర్ పదవికి ఎక్కడైనా పొట్టికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. కరీంనగర్ నగరంలో గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారాన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టం కాలంలో ఉన్న సమయంలో ఇతర పార్టీల వైపు చూడకుండా పొన్నం ప్రభాకరన్నతో కాంగ్రెస్ లోనే ఉండి కార్యకర్తలను కాపాడుకొన్నామని అన్నారు. కొందరు నాయకులు పదవుల కోసం, స్వప్రయోజనాల కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీల వైపు వెళతారని అలాంటి చరిత్ర మాకు లేదన్నారు. నమ్ముకున్న పార్టీ కోసం ప్రాణాలు అడ్డుపెట్టాయినా పనిచేస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని అధిష్ఠానం గుర్తిస్తుందని గట్టి నమ్మకం వున్నదాన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యాచరణలో ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా కార్యక్రమాలు కొనగిస్తున్నామని అన్నారు. అలాగే నగరములోని సమస్యల పరిష్కారం కోసం, ప్రజల ప్రయోజనాలకోసం ఎంతటి శ్రమకైనా ఓర్చి పనిలో వున్నామన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి యోగ క్షేమాలు చూస్తున్నామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లు తున్నామన్నారు. నగరంలో కొత్తగా ఏర్పడనున్న డివిజన్‌లలో 35లేదా 36 డివిజన్ లలో ఎక్కడైన కార్పొరేటర్‌గా పోటీ కి సిద్ధామని అన్నారు. ఇక్కడ ముస్లిం, మైనార్టీల ఓట్లతో పాటు అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని, కాంగ్రెస్ అధిష్ఠానం తమకు ఇక్కడి నుంచే పోటీ చేసే అవకాశం కలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

### - పేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**

జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై అధికారులు చర్యలు చేపట్టాలి అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12వ తేదీ నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదు, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదు. మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండువేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుంది. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు. ఏ ఒక్క పాఠశాలల్లో కూడా చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదు. కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, గణేష్, పాల్గొన్నారు.




## భూ భారతి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### - తహసీల్దార్ నవీన్ కుమార్

**సూర్య చొప్పదండి**

నూతన భూభారతి చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొలిమికుంట గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ త్రిపాల్ సింగ్, జి.మోహన్ రెడ్డి కొలిమికుంట మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కోటేష్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు ప్రజలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు పిల్లలకు దుస్తుల పంపిణీ

**సూర్య కరీంనగర్**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే నిరు పేద మహిళలకు పిల్లలకు చీరలు, డ్రస్సులు పంపిణీ చేశారు. వి వి కే విజయ్ కుమార్ పుట్టినరోజు సంద ర్భంగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ అధ్యక్షులు చకిలం స్వప్న, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## రామాంజనేయ దేవాలయానికి విరాళం

**సూర్య వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాంజనేయ దేవాలయానికి తన వంతుగా రాజాపూర్ గ్రామానికి చెందిన చింతి రెడ్డి రాంరెడ్డి రెడ్డి, ఐటిసి రాసి ఆర్గనైజర్ ఒక లక్ష పదహారు రూపాయల విరాళం బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, కిరణ్, సంపత్, రాములు, స్వామి పాల్గొన్నారు.



## మామిండ్ల వాడలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 16, 17వ వార్డులలో మామిండ్ల వాడలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ ఏ. సమ్మ య్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ నందు రోడ్లకు ఇరు వైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగినది. వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకు పోయిన సిల్టును, మట్టిని తొలగించడం జరిగింది. అదే విధంగా రోడ్లపై వాహనాలకు అడ్డు గా వేసిన మొరం, ఇసుక కుప్పలను జెసిబిలతో తొలగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, జూనియర్ సహాయ కులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంనుస్తులాపూర్ గ్రామ రాజీవ్ రహదారి పై అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నుస్తులాపూర్‌కు చెందిన బేతి వినయ్ రెడ్డి, మోటుకూరి రవిందర్, వెనంక రవిందర్ ద్విచక్ర వాహనం పై రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న కారు అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొని, పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న వ్యక్తితో పాటు ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## గురుకుల విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అధికారినిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల పాఠశాలల కార్యదర్శి అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంతో గొప్పగా గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దారని కానీ నేడు అలుగు వర్షిని గురుకుల పాఠశాలల కార్యదర్శి విద్యార్థులపై ఇష్టా రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యవహరిస్తున్నారని అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 5 జూన్ 2025

# ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది

## - ప్రవర్తన మర్యాదగా ఉండాలి - ఆసుపత్రి సిబ్బంది హాజరు బయోమెట్రిక్ ద్వారా పర్యవేక్షించాలి

## - టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## - మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య మంథని**

ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులతో సిబ్బంది ప్రవర్తన మర్యాదగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చాలని లేని పక్షంలో, పారిశుధ్య కాంట్రాక్టర్ చెల్లింపులు నిలిపి వేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల తో సిబ్బంది చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు సమాచారం అందుతుందని, పని తీరు మార్చుకోని పక్షంలో వేటు వేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి విధులకు డాక్టర్లు సకాలంలో హాజరు కావాలని అన్నారు.



బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని, రెగ్యులర్ గా వైద్యుల హాజరు వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. మంథని ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలో విశ్వాసం కల్పించేలా మనం పని చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో 26 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఆసుపత్రికి అవసరమైన భూమి వైద్య శాఖకు బదలాయింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల డిలిమిటేషన్ శాస్త్రీయబద్ధంగా జరుగలేదు

## - ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది - బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్... రెవెన్యూ అధికారులు డివిజన్ల డిలిమిటేషన్ శాస్త్రీయబద్ధంగా జరుగలేదు అని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. కరీంనగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారు. ఇందుకోసం టౌన్ ప్లానింగ్... రెవెన్యూ అధికారులు... చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారు అని అన్నారు. డివిజన్ లలో లేని ఓట్లను కలిపి... ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. సాంకేతికత ఎంత పెరిగినా... బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదు. దీని పై కేంద్రమంత్రి బండి సంజయ్... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు సమాధానం చెప్పాలి అని అన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉంది .టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోంది. అధికారులు తయారుచేసిన తప్పుడు ముసాయిదా జాబితా పై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం



లేదు అని అన్నారు. ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది. వంద ఫీట్ల రోడ్డు మరియు 60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్ లను విభజించాలి... కానీ ఎక్కడా ఫాలో అయినట్టు కనిపించడం లేదు అని అన్నారు. కాంగ్రెస్ బిజెపిలకు ఓటమి భయం పట్టుకుంది. బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందింది...2020 మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి 13 గెలిస్తే... కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా... బిజెపి సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుంది అని అన్నారు. అధికారులు మీరు తప్పు చేస్తే మేము కోర్టును ఆశ్రయిస్తాం ... తప్పుడు ముసాయిదాపై కలెక్టర్ ని కలిసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతాం.. స్పందన లేకపోతే కోర్టును ఆశ్రయిస్తాం అని అన్నారు. ఈ ఎన్నికల్లో బల్దియాపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే ... 45 పైగా సీట్లను గెలుచుకుంటాం అని అన్నారు. అధికారులు తూతూ మంత్రంగా రాత్రికి రాత్రి వారికి నచ్చిన విధంగా డివిజన్లను డిలిమిటేషన్ చేసి ప్రజలను నాయకులను అయోమయానికి గురి చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందిన ఏదైనా ఏజెన్సీ తోని డీలిమిటేషన్ ప్రక్రియ చేపించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, సుధాగోని మాధవి కృష్ణ, ఏదుల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, సదానంద చారి, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ల అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ , ఆరె రవి గౌడ్ , కొత్త అనిల్, జెల్లోజి శ్రీనివాస్ కర్రె అనిల్ దుడ్డేల ప్రశాంత్, ఈసారి జశ్వంత్ గారు గూడెల్లి రాజకుమార్ గారు జగన్ గారు ఇర్ఫాన్ , మేచినేని పవన్ , మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ , మాజీ సర్పంచులు ఊరడి మల్లారెడ్డి , సంపత్ రావు , సత్తినేని శ్రీనివాస్ , ఒడ్నాల రాజు, నాగుల కిరణ్ , అనుమండ్ల ఉమా శంకర్ ఎంపీటీసీలు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో సకారం.

## - మానకొండూరు ఎమ్మెల్యే. కవ్వంపల్లి సత్యనారాయణ.- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**సూర్య, ఇల్లంతకుంట.**

గూడు లేని నిరుపేదలకు సొంత ఇళ్ళు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్లు పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామాన్ని ఫాయిలెట్ ప్రాజెక్టు గా తీసుకొని 45 మంది ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయగా, కందికట్కూరు గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యకమాన్ని అధికారులు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చేతులమీదుగా పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో 3500 ల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, అందులో భాగంగానే ఇల్లంతకుంట మండలంకు 805 ఇళ్ల కు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరతగతిన ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభం చేసుకోవాలని, ప్రభుత్వం ఇసుక ను ఉచితంగా అందిస్తుందన్నారు. దసరా పండుగ లోపు నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఆకుల సత్యం, బిగుళ్ళ రజినీ, పాల్గొన్నారు.



# దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామ%శీ%లో రెవెన్యూ సదస్సును ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహశీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా ఆర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహశీల్దార్ కె. కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ శుభ్రం చేయించారు

**సూర్య గంభీరావుపేట**



సూర్య ఎఫెక్ట్

గంభీరావుపేట మండల కేంద్రంలోని మూడవ వార్డులో పోలీస్ స్టేషన్ పక్కన డ్రైనేజీ సరిగా నిర్మించక మురుగునీరు ముందుకు వెళ్లక , ఈగలు దోమలు వ్యాప్తి చెంది కాలనీవాసులు వ్యాధుల బారిన పడుతున్నామని ఆందోళన చెందడంతో," ఇలా అయితే వ్యాధులు రావా? మురుగునీటితో కాలనీవాసుల అవస్థలు పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు అనే " శీర్షికన " సూర్య బుధవారం ప్రచురించిన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం మురుగు నీరు శుభ్రం చేయించారు. మురుగునీటితో ఎన్నో రోజులుగా ఇబ్బంది పడుతున్న మాకు" సూర్య" అండగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు పలువురు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

# రోగుల వద్ద లంచం డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు సస్పెండె

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని**



ట్యూబెక్టమీ పేషెంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావును సస్పెండ్ చేస్తూ జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు 5,000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తు మందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రాచపల్లిలో భూ భారతీ రెవెన్యూ సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



భూ సమస్యల పరిష్కారంలో భాగంగా బుధవారం రాచపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశామని తహసిల్దార్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రాచపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో మిస్సింగ్ సర్వే నంబర్లు 6, అప్పీళ్లు 27, సాదా బైనమా 14, ఎక్స్ టెంట్ కరెక్షన్స్ 8, సర్వే ఇష్యులు 6 మొత్తం 61 అప్లికేషన్లను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అప్లికేషన్లపై సమగ్ర విశ్లేషణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ సర్దార్ మన్ప్రీత్ సింగ్, గిరిధవర్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు రవీందర్, కవిత, అనూష, సరిత, వీఆర్ఏలు అశోక్, సతీష్ కుమార్, పోచమ్మ, కంప్యూటర్ ఆపరేటర్లు దేవేందర్, హరీష్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సైదాపూర్ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ చర్యలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత నెల 08వ తేదీన సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా సంబంధిత పోలీస్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 08వ తేదీన సైదాపూర్ పోలీస్ స్టేషన్ ప్రొబెషనరీ ఎస్సై అగస్త్య భార్గవ్, కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్ రోజువారి విధుల్లో భాగంగా సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో హుస్నాబాద్‌కు చెందిన బత్తుల మహేందర్ (తండ్రి మల్లయ్య) ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, మహేందర్ పోలీసులతో వాదనకు దిగి, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.



అదేవిధంగా, వాహనదారుడు బత్తుల మహేందర్ ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీపీ హుజురాబాద్‌ను పూర్తి స్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.

ఏసీపీ హుజురాబాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా, వాహన తనిఖీలు జరుగుతున్నప్పుడు వాహనదారుడు బత్తుల మహేందర్ తన వాహనాన్ని ఎందుకు ఆపారని ప్రశ్నిస్తూ, పోలీసులను దూషిస్తూ, విధులకు ఆటంకం కలిగించారని, ఈ క్రమంలో పోలీసులు, వాహనదారుడికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుందని, పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు అవసరానికి మించి బలప్రయోగం చేసారని తేలిందన్నారు. అయితే, బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాధితుడికి న్యాయం చేసేందుకు గాను, ఆ రోజు విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు ఆకాష్ మరియు అజయ్‌లపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా వారికి ఛార్జ్ మెమో జారీ చేసి పోలీస్ స్టేషన్ విధులనుండి తప్పిస్తూ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఇక ట్రైనీ ఎస్సై అగస్త్య భార్గవ్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం మల్టీ జోన్ ఐజీపీకి నివేదిక కూడా పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వార్తల్లో వస్తున్న కథనం పూర్తి అవాస్తవం అని కమిషనర్ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, తప్పు చేసిన వారికీ శిక్ష తప్పదని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పునరుద్ఘాటించారు.

# అన్నప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్ జన్మదిన వేడుకలు రేకుర్తి లోని శివసాయి అనాథ వృద్ధాశ్రమంలో జరిగాయి, 65 మంది వృద్ధులకు అన్నప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్ మాట్లాడుతూ, సమాజంలో అవసరార్థులను గురించి అవసరమైనవి అందించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, ఎల్ సీ ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహా రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, లయన్ ఏదుల్ల రాజశేఖర్, లయన్ గంగాధర్, లయన్ అలిశెట్టి శ్రీనివాస్,లయన్ లేడీ మానువాద వనజ,లయన్ పురుషోత్తం సతీష్, లయన్ శ్యామ్ కుమార్,లయన్ ముత్త ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి తో సమస్యల పరిష్కారం

**- దమ్మన్నపేట మల్లారెడ్డిపేట లో 152 దరఖాస్తుల స్వీకరణ**

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు. బుధవారం రెవెన్యూ సదస్సులో భాగంగా గంభీరావుపేట మండలం లోని దమ్మన్నపేట మల్లారెడ్డిపేట గ్రామాలలో రైతుల దగ్గర నుండి 152 దరఖాస్తులు స్వీకరించామని ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ అన్నారు.

## పేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య కోనరావుపేట**



పేదలకు సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండలంలోని ఎగ్లాస్ పూర్ లో ఇందిరమ్మ పథకం లో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

## మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన పేదలకు ఉచిత న్యాయ సహాయం

**-సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మతి వి.భవాని**

**సూర్య మంథని రూరల్**



మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు మంథని సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మతి వి.భవాని పేర్కొన్నారు. మంథని మండలం గుజపడుగు గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడిన వారు ఈనెల 14 న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరు వర్గాల మధ్య అవగాహన తో పరిష్కరించే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పేద ప్రజలు న్యాయ సహాయం కోసం కోర్టులకు రావచ్చని పేర్కొన్నారు. బార్ అసోషి యేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోతం రెడ్డి పౌరుల హక్కులు, భాధ్యతలు, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. తహసీల్దార్ కుమార స్వామి భూభారతి ,భూ చట్టపరమైన అంశాల పట్ల అవగాహన కల్పించార. మంథని ఎస్.ఐ డి.రమేష్ సైబర్ చట్టాలు,మాదక ద్రవ్యాలపై మాట్లాడారు. న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,కటకం శ్రీ నివాస్ రైతు సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,లోక్ అదాలత్ సభ్యులు కనుకుంట్ల స్వామి తోపాటు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## పేదలకు ఆత్మ గౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

**- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి**

**సూర్య కోనరావుపేట**



పేదలకు ఆత్మ గౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ తో కలిసి ఆయన ముగ్గు పోసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లంబరాజు, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, గృహ నిర్మాణ శాఖ డి ఈ ముజాఫర్, ఏఈ సాయి ప్రసన్న, తాళ్లపల్లి మంగ ,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి ,వంగపల్లి పద్మ శోభన్, తాళ్లపల్లి కళ్యాణ్ ,అజ్మొద్దీన్జ్, కేతిరెడ్డి ప్రదీప్ రెడ్డి, లంబ పరశురాములు గుండ శ్రీకాంత్ తాళ్లపల్లి రాజయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ భాను, తిరుపతి పీర్ల అంజయ్య ఎండి సలీం చంద్రారెడ్డి పాలకుర్తి శంకర్ కిషన్ రాజు మనోహర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీస్

**సూర్య కరీంనగర్**



తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన కాటా అజయ్ అను వ్యక్తి సంవత్సరం క్రితం అనగా జూన్ 2024 లో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా కరీంనగర్ రూరల్ పోలీస్ వారు విచారణ నిర్వహించి అట్టి మొబైల్ ను CEIR పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేసి సంబంధిత బాధితుడికి బుధవారం అట్టి ఫోన్ ను ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించనైనది. ఇందులో విశేషంగా కృషి చేసిన విశ్వా తేజ కానిస్టేబుల్ ని ఇన్స్పెక్టర్ అభినందించారు.

## గల్ఫ్ ఏజెంట్ మోసంతో ఇండియాకు తిరిగి వచ్చిన యువకుడు

**సూర్య చందుర్తి.**

డాటా ఎంట్రీ ఉద్యోగం పేరుతో ఓ నిరుద్యోగ యువకుడు గల్ఫ్ వెళ్లగాఅక్కడ సైబర్ నేరాలకు పాల్పడాలని అక్కడివారు చెప్పడంతో మనసు ఒప్పుకోక అక్కడి నుండి తప్పించుకుని మరోచోట డెలివరీ బాయ్ గా పనిచేసి అక్కడ ఎంబర్స్ ని సంప్రదించి తిరిగి ఇండియాకు చేరుకుని చందుర్తి పోలీసులను ఆశ్రయించిన నర్సింగాపూర్ గ్రామ యువకుడు. చందుర్తి పోలీసుల కథనం ప్రకారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామం చెందిన జువ్వాడి రాజశేఖర్ అనే యువకుడు గల్ఫ్ వెళ్ళేందుకు తన మిత్రుడైన కోరుట్ల చెందిన రాజు అనే వ్యక్తిని సంప్రదించగా అతను వైజాగ్ చెందిన ఉప్పుల రాంబాబును పరిచయం చేశాడు. రాంబాబు లావోస్ దేశంలో ఓ కంపెనీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఉందని చెప్పి కొంత డబ్బు తీసుకొని 9 అక్టోబర్ 2024న లావోస్ దేశం పంపించాడు. అక్కడికి వెళ్ళాక వారు రాజశేఖర్ కు ఫోన్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడాలని సూచించారు. దీంతో రాజశేఖర్ ఆ పని చేయలేక అక్కడి నుండి తప్పించుకొని మరో ప్రాంతానికి వెళ్లి డెలివరీ బాయ్ గా పని చేశాడు. అనంతరం అక్కడ ఎంబర్సీ సంప్రదించాడు. వారి సహాయంతో తిరిగి గత నెల 28 ఇండియా కు చేరుకున్నాడు. బుధవారం చందుర్తి పోలీసులకు రాజశేఖర్ ఫిర్యాదు చేయగా కోరుట్ల కు చెందిన రాజుతోపాటు వైజాగ్ చెందిన రాంబాబు లపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై జె రమేష్ తెలిపారు.

## చిరుత పులి సంచారంతో అటవీశాఖ అధికారుల అలర్ట్

**- పెద్దమ్మ అటవి గ్రామాల ప్రజలకు సూచనలు**

**- సిరిసిల్ల రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో మంగళవారం గేదెపై చిరుత పులి దాడి చేసి చంపింది. గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంత గ్రామాలలో చిరుత పులి సంచరిస్తుండడంతో బుధవారం అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గంభీరావుపేట మండలంలోని గోరంటాల దమ్మన్నపేట గ్రామాల ప్రజలకు సిరిసిల్ల రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్, డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి అవగాహన కల్పించారు. అటవీ ప్రాంతంలో గేదెలు ఆవులు మేకలు ఉంచరాదని, గొర్రెల కాపరులు ఒంటరిగా అటవి ప్రాంతంలోకి వెళ్లరాదన్నారు. అటవీ ప్రాంత రైతులు పొలాల వద్దకు ఒంటరిగా వెళ్లరాదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## గాలిపల్లి బిసి హాస్టల్ వార్డెన్ కు సన్మానం

**పదిలో ఉత్తీర్ణత 100 శాతం**

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలుర వసతి వార్డెన్ ఎండి. రాజమహ్మద్ ను బి సి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెకరే టరీ ఎన్. శ్రీధర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయదేవి లు హైదరాబాద్ లో మంగళవారం సన్మానించారు. పదవ తరగతి 2024-25 సంవత్సరంలో హాస్టల్ విద్యార్థు లు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలి

### - స్పెషాలిటీ డాక్టర్లను నియమించాలి - రోగులకు అవసరమైన నాణ్యమైన మందులు అందించాలి

### - టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిరసన దీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో వైద్యపరంగా రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు డాక్టర్లు మరియు కొత్తగూడెం గోదావరిఖని ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు గా ఏర్పాటు చేయడం తదితర అంశాలపై కార్మికులకు అన్ని విధాలైన సౌకర్యాలు, వైద్యం అందించాలన్న డిమాండ్ మేరకు తెలంగాణ కార్మిక సంఘం కొత్త గూడెంలోని కేంద్ర కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీజీకేఎస్ యూనియన్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు 11 ఏరియాలో వైస్ ప్రెసిడెంట్లు వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,



సింగరేణి డబ్బులు కూడా దుర్వినియోగం దుబారా, వృధా అవుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెళితే అదనంగా డబ్బులు వసూలు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పరికరాలు పనిచేయడం లేదని పర్మినెంట్ టెక్నీషియన్లను నియమించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పాలనలో కార్మికులకు మెరుగైన వైద్య సహాయం ముఖ్యంగా తల్లిదండ్రులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్య అతిధులు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొని సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ సత్వరమే స్పందించి వైద్యరంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో టిఆర్ఎస్ టీబీజీకేఎస్ ఐక్యంగా ఉద్యమించడం జరుగుతుందన్నారు. అనంతరం కేంద్ర కార్యాలయానికి వెళ్లి డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, వీరగోని సంతోష్, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, అసిస్టెంట్ ప్రింట్ సెక్రెటరీ క్రాంతి యాదవ్, నాయకులు వెంకటేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ లపై సస్పెన్షన్ వేటు వేయాలి

**సూర్య, హుజురాబాద్**



దళితుడిపై దౌర్జన్యం చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో దళిత ఐక్య వేదిక నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తుల మహేందర్ పై ఎస్ఐ భార్గవ్, కానిస్టేబుల్ కొట్టిన వీడియోలు బయటికి వస్తే పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నట్టు, కానిస్టేబుల్స్ ను అటాచ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. వారిపై సస్పెన్షన్ వేటు వేయకుండా కేసులు నమోదు చేయకుండా బదిలీ చేయడం సరికాదని, నిర్మల్ లో ఒక రైతును ఈడ్చుక వెళ్లిన ఏఎస్ఐ 24 గంటలు గడవకముందే ఆ జిల్లా ఎస్పీ సస్పెండ్ చేయడం జరిగిందని, 20 రోజులు గడిచినా కూడా అనేక ఫిర్యాదులు చేస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, బదిలీ చేసి చర్యలుగా భావిస్తే ఎలా అని అన్నారు. దళిత సంఘాల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా సస్పెన్షన్ చేయాలని, లేనియెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, మాజీ బార్ ప్రెసిడెంట్, మాజీ ఏజిపి అందె వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది కొత్తూరి రమేష్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, న్యాయవాది శ్రావణ్ పాల్గొన్నారు.

## యారన్ సబ్సిడీ విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అంతర్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన పవర్ లూమ్ కార్మికులకు రావాల్సిన 10% యారన్ సబ్సిడీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.వస్త్ర పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్లలో పవర్ లూమ్స్ నడపడానికి ఇతర రాష్ట్రాలైన ఝార?ండ్, చతిస్గడ్,బీహార్,మాలేగాం, ఒరిస్సా ప్రాంతాల నుండి వలస వచ్చిన కార్మికులకు రావలసిన పది శాతం యారం సబ్సిడీని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మూషం రమేష్,ప్రధాన కార్యదర్శి కోడం రమణ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం 2023.24 సంవత్సరానికి గాను రావలసిన 10% యారన్ సబ్సిడీని కార్మికులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.టెక్స్టైల్ పార్కులోని యజమానులు కార్మికుల లిస్టు ప్రభుత్వానికి ఇవ్వకపోవడంతో కార్మికులు యారన్ సబ్సిడీ పొందలేకపోతున్నారని అన్నారు.మరోవైపు కార్మిక క్షేత్రంలో ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ కార్యాలయానికి తరలించడం వల్ల ఇక్కడి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి జౌళి శాఖ కార్యాలయాన్ని తిరిగి పాత చోటకు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు.

## 25ఏళ్లకు "కలుసుకున్న" "మిత్రబృందం"

### - ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### - గురువులను సన్మానించిన విద్యార్థులు..

**సూర్య రామడుగు**



ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా25ఏళ్లకు వారు చదువుకున్న చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకే వేదికపై కలిశారు..రామడుగు మండలంలోని రుద్రారం జెడ్పి ఉన్నత పాఠశాల2000-2001 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు చదువుకున్న పాఠశాలలో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అప్పటి ఉపాధ్యాయులు ప్రేమ్చందర్ రెడ్డి నరసయ్య లక్ష్మీనారాయణ లను ఘనంగా శాలువాతో సన్మానించి వారి నుండి ఆశీర్వాదం తీసుకున్నారు...అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్య త్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఏ కరుణాకర్ బి వీరేశం ఎన్ చంద్రమోహన్ ఎం శేఖర్ ఎస్ ఆంజనేయులు బ్యాచ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుంకరి మధుసూదన్ ను జీడీకే-11 ఇంక్లైన్ అధికారులు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, గని మేనేజర్ బి.మల్లేశం, సేఫ్టీ అధికారి ఏం. మల్లేష్, కె.కొమురయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇలా నిర్మాణానికి భూమి పూజ..

**సూర్య వీర్నపల్లి**



శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏఎంసి డైరెక్టర్ భానోత్ కల్పనా నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రాజు నాయక్ పార్టీ కార్యకర్తలతో కలిసి బుధవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసుకోవాలని అన్నారు.అనంతరం అధికారులకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భానోత్ కల్పనా నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రాజు నాయక్, తాసిల్దార్ ముక్తార్ పాష ,ఎస్సై ఎల్లా గౌడ్ ,మండల ఎస్టీ సెల్ నాయకులు ప్రకాష్ నాయక్, ఏం సి డైరెక్టర్ సంతోష్ నాయక్, రాకేష్ గౌడ్ ,లక్కాకుల తిరుపతి, లక్కాకుల మల్లేశం ,బానోతు రాజేందర్ నాయక్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్గా ఇనుముల నియామకం

**సూర్య మంథని**



లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది, మంథనికి చెందినఇనుముల సత్యనారాయణను నియమిస్తూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ కార్యదర్శి పొన్నం రవీందర్ బుధవారం నియామకం ఉత్తర్వులు అందించారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా తెలంగాణ రాష్టంలో సంస్థ కార్యక్రమాలను విస్తరించాలని, లీగల్ అవేర్నెస్, న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలు,లీగల్ సెమినార్లు, న్యాయ సలహా క్యాంపులు,సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాల వాజ్యాల దాఖలు, సంస్థ ఆధ్వర్యంలో అధికార, న్యాయ మరియు ప్రభుత్వ సంస్థలకు వినతులు ఇవ్వడం మరియు స్థానిక న్యాయవాదులను జిల్లా మరియు లీగల్ కమిటీల్లో నియామకం చేయాలని ఆ నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయవాది ఆలే నర్సింహాకి కూడా ఈరోజు నియామకం ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా తమకు పదవి ఇచ్చి ప్రోత్సాహం అందించిన లాయర్స్ ఇండియా ఆర్గనైజషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్ ను తిరిగి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

## సుడా చైర్మనన్ కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ

**సూర్య కరీంనగర్**



సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సంద ర్భంగా పలు సంఘాల ప్రతినిధులు సుడా స్టాఫ్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ట సంతోష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు సుడా స్టాఫ్ వేడుకలు జరిపారు.

## భూ భారతితో త్వరలోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

### - తహాశీల్దార్ వెంకట్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతితో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని జమ్మికుంట మండల తహాశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తనుగుల గ్రామంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించామని ఆయన తెలిపారు. తనుగుల రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 100 దరఖాస్తులను అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పుడు కూడా ప్రతి గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందురోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని, రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహాశీల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సు నిర్వహించడం రైతులు సహకరించడం శుభసూచకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, గడ్డం శంకర్, ఎంపిఎస్ఓ, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగిలించిన దుండగులు

### - అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం షానగర్ గ్రామంలో గుర్తు తెలియని దుండగులు రైతుల పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ నెంబర్ 23 (16%నిఖూా%)ను కిందపడేసి కాపర్ వైర్ దొంగలించి ట్రాన్స్ఫార్మర్ విడిభాగాలు పొలాల వద్ద పడేసినట్లు గ్రామానికి చెందిన పార్లపల్లి హనుమయ్య మర్లపల్లి హనుమయ్య అనే రైతులు పొలాల వద్దకు వెళ్ళినప్పుడు గుర్తించారు. దీంతో వెంటనే గుండి ఏఈ కమలేశ్వర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజులకు ఫిర్యాదు చేశారు. తమకు వెంటనే ట్రాన్స్ఫర్ ను బిగించి సమస్య తీర్చాలని కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటాం

## - కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి బాటలో ఓగులాపూర్

**సూర్య చిగురుమామిడి.**

మండలంలోని ఓబులాపూర్ గ్రామ నిరుపేద ఎనిమిది మంది కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వెలుబు ఇచ్చారు,కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఓగులాపూర్ గ్రామం అభివృద్ధి బాటలో వెళ్తుందని,తమ గ్రామానికి చెందిన ఎనిమిది మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న అనంతరం విలేకరుల సమావేశంలో గత బిఆర్ఎస్



ప్రభుత్వంలో ఇల్లు కోసం ఎన్నో రోజులు వేచి చూసామని, డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో నానా ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. 2009నుండి ఒగులాపూర్ గ్రామాన్ని పట్టించుకున్న వారే లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీసీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు,రోడ్లు మంజూరు చేశారని ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని ఎవరు అధర్య పడొద్దు అని కాంగ్రెస్ నాయకులు ధైర్యం చెప్పారు. ఓగులాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బద్దం నారాయణ రెడ్డి,ఏలేటి వెంకటరెడ్డి,బద్దం అనంతరెడ్డి,బద్దం సుధాకరెడ్డి, ఇల్లందుల రాధాకృష్ణ,యేంద్ర అనిల్,బోయిని కానుకయ్య,పాలేపు నాగరాజు, లింగయ్య, ఇందిరమ్మా ఇల్లు లబ్ధిదారులు కావ్వంపెల్లి లక్ష్మి, కావ్వంపెల్లి లలిత,బోయిని కృష్ణ వేణి,బూడిద చంద్రకళ,జెల్ల సరిత,యేంద్ర సారవ్వ,లొకిని రాజవ్వ,పాలేపు అరుణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో యోగ డే

**సూర్య కరీంనగర్**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్లోని రాంనగర్ ఆయుష్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో యోగ వాక్ ను బుధవారం నిర్వహించారు.




ఉదయం ఏడు గంటలకు ఆయుష్ ఆసుపత్రుల దగ్గర నుంచి యోగ వాక్ ను అంతర్జాతీయ యోగా దినోత్సవ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ యస్రబ్ సుల్తానా ,డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ శేఖర్ ప్రారంభించి మార్క్ ఫెడ్ మైదానం వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం క్రమ పద్ధతిలయోగాసనంలు, ప్రాణాయామం ,ధ్యానం చేయడం వలన శరీరం మానసిక సమతుల్యత పొంది వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా ఆయుష్ ప్రోగ్రాం అధికారి జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 15 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లోని యోగా కేంద్రాల్లో ఇద్దరు స్త్రీ ,పురుష యోగా శిక్షకులు అందుబాటులో ఉన్నారన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం యోగా శిక్షకులు ప్రజలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సదానందం ఫార్మసిస్టులు మహమ్మద్ మునీర్ ,విజయేందర్, రాజేశ్వర్ యోగ శిక్షకులు శ్యామల, రాజ మొగిలి యోగ అభ్యాసకులు రవీందర్ ,సునీత, రమ పాల్గొన్నారు.

## 6న సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్స్

**సూర్య, హుజూరాబాద్:**

ఈనెల 6వ తేదిన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ఇంచార్జి సెక్రెటరి మహమ్మద్ తారీక్ ఆలీ, జాయింట్ సెక్రెటరీ టి. శ్రీనివాస్ లు తెలిపారు. సెలక్షన్స్ లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, హాకీ ఇండియా ఐడి కార్డు జిరాక్స్ తో హాజరుకావాలని సూచించారు. సెలక్షన్ అయిన క్రీడాకారులు ఈనెల 9 నుండి 11 వరకు అదిలాబాద్ జిల్లాలో జరిగే స్టేట్ లెవెల్ టోర్నమెంట్ లో పాల్గొంటారని వారు తెలిపారు.

## పాటల పల్లకిలో పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కరీంనగర్ కళాభారతిలో ఈ నెల15వ తేదీన జరగబోయే పాటల పల్లకిలో పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి కళాభారతి వరకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మలు, కోలాటం ఒగ్గుడోలు,బోనాలు, డప్పులు అనేక కళారూపాలతో భారీ ఎత్తున ర్యాలీ ఉంటుందని ప్రముఖ కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, వరంగల్ రవి, గ్యార యాకన్న, గడ్డమీది సంపత్, పొన్నాల విష్ణు, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లడ్డు, బాలు, నమిండ్ల అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమం వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి ఇళ్ల పట్టాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో మొదటగా నిరుపేదలైన 9 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, విడతల వారీగా అందరికి అవకాశం వస్తుందని, ఎవరు అధైర్య పడద్దని రాకేష్ రెడ్డి తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా లబ్ధిదారులను ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దాసారపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, శీలం సురేందర్ రెడ్డి, రవి, పరశురాం రెడ్డి, ఇసాక్, ఏసు రాజు, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మహిళలు నెత్తిన బోనాలనే ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ మధ్య డీజే సౌండ్స్ తో పునకం వచ్చిన మహిళలు నెత్తిపై బోనం ఎత్తుకొని నృత్యాలు చేసుకుంటూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తాటి వనంలోనే గౌడ కులస్తులను శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అండగా ఉండి కాపాడాలని పాడిపంటలు, సుఖసంతోషాలతో గ్రామ ప్రజలు గౌడ కులస్తులు సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలి

**సూర్య, చొప్పదండి**



భూ భారతి చట్టం -2025 రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాలు ప్రజలు ఇబ్బందుల గురవుతారని బిఆరెస్ యూత్ నియోజకవర్గ ఇంచార్జి బంధారపు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఈ కార్యక్రమం తూ తూ మంత్రంగా నిర్వహించి వెళ్తామంటే ప్రజలకు ఉపయోగపడదని అన్నారు.

## నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతుంది

### - హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్

**సూర్య కొత్తపల్లి.....**

హిందు వాహిని జిల్లా అధ్యక్షులు న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో నిరంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దూసుకుపోతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచం లోనే అగ్రగామి దేశంగా భవిష్యత్తులో మరింతగా ఎదుగుతుంది అని పేర్కొన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపిస్తున్న మహెూన్నత నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఆయన వెంట హిందు వాహిని నాయకులు ఉన్నారు.

## తుమ్మనపల్లిలో స్మశాన వాటిక పనుల ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో బుధవారం స్మశాన వాటిక పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా స్మశాన వాటిక వద్ద సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ప్రజల సమస్యలను కాంగ్రెస్ నాయకులు, పెద్దలు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న ఆయన సొంత ఖర్చుతో పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ప్రణవ్ బాబు స్మశాన వాటిక పనులను ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సమస్యల తో బాధపడుతున్న ప్రజలు బాధలు తీర్చడానికి సొంత ఖర్చుతో ప్రణవ్ బాబు ముందుకు రావదాంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రణవ్ బాబుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ వైద్య సేవలు అభినందనీయం

### - మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, గీకురు రవీందర్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో శ్రీనివాస విజన్ సెంటర్, శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి రవీందర్ ప్రారంభించారు. ప్రారంభం అనంతరం మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ శ్రీనివాస విజన్ సెంటర్ నిర్వాహకులు ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 3000 లకు పైగా ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారన్నారు. ఈ శిబిరంలో 230 మందికి బీపీ, షుగర్ మరియు కంటి పరీక్షలు నిర్వహించి 48 మందికి కంటి శుక్లాలు ఉన్నాయని గుర్తించారు. వారికికంటి అద్దాలు మరియు చుక్కల మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి, అవసరమైతే హైద్రాబాద్ నగరానికి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారు. పేషంట్లకు ఉచిత రవాణా మరియు భోజన వసతికూడా కల్పిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న శ్రీనివాస విజన్ సెంటర్ నిర్వాహకులు తిప్పారపు శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు అంజలి, బుర్ర శ్రీనివాస్, సర్వర్ పాషా, చెంచల రవితో పాటు శరత్ మాక్స్ విజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న హాకీ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ సబ్ జూనియర్ హాకీ బాలుర సెలెక్షన్స్ ఈనెల 6న ఉదయం 7 గంటలకు స్థానిక అంబెడ్కర్ స్టేడియం నందు కరీంనగర్ హాకీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఇట్టి సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లా బాలుర జట్టును ఈనెల 8 నుండి 11 వరకు ఆదిలాబాద్ లో జరుగు రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొనుటకు ఎంపిక చేయబడతారు కావున ఆసక్తిగల జిల్లా హాకీ క్రీడాకారులు పూర్తి వివరాలకు, వారి ఐడి కార్డ్ ఆధార్ కార్డ్ ఒరిజినల్, జిరాక్స్ సెట్ తీసుకోని కరీంనగర్ హాకీ ఇంచార్జ్ సెక్రటరీ మాహమ్మద్ తారిఖ్ అలీ (7075667465), జాయింట్ సెక్రటరీ టి.శ్రీనివాస్ (9949029440) లను సంప్రదించి రిపోర్ట్ చేయవలసినదిగా కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు

# (అందలం)అందని నిరుపే(ద్ద)దలు

**- మీడియాకు సమాచారం ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం**

**- సదుపాయాలు కూడా కల్పించని నాయకులు**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని బుధవారంనాడు ఇందిరమ్మ ఇండ్లు పత్రాలు పంపిణీ చేయగా, లబ్ధిదారులకు అందని ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేయగా, అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు కుమ్మక్కు కాంగ్రెస్ నాయకులతో పత్రాల పంపిణీ చేయించిన అధికారులు. మీడియాకు సమాచారం ఇస్తే ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపకాలు అవకతవకలు ఎక్కడ బయటపడతాయో నని దోబూచులాట చేస్తున్న మండల అధికారులు, ఇది ప్రభుత్వ కార్యక్రమమా లేక కాంగ్రెస్ కార్యక్రమమా అంటూ మండల పరిషత్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని అంటున్న ప్రజలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పత్రాల కార్యక్రమం నేడు అనేక వివాదాలకు కారణం అయింది. మండల ప్రజల ఆవేశాలకు విమర్శలకు అసహానలకి దారి తీసింది.కార్యక్రమానికి మండల నలుమూలల గ్రామాల నుండి ప్రజలు రావడం ఇట్టి కార్యక్రమానికి వచ్చిన ప్రజలకి కనీస సౌకర్యాలు కల్పించడం లో అధికారులు ఘోరంగా విఫలం అయ్యారు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోగా కార్యక్రమం ఐపోయే వరకు నిల్చుని ఉండాల్సిన పరిస్థితి లో ప్రజలు ఇందిరమ్మ గృహ



లబ్ధిదారులు పూర్తి అసహనం వ్యక్తం చేయడం జరిగింది . ఇదిలా ఉండగా సంబధిత కార్యక్రమం గూర్చి వివరాలు అనగా ఎంత మంది లబ్ధిదారులు వచ్చారు ఎవరెవరికి మంజూరు పత్రాలు అందజేస్తున్నారు గ్రామలవారిగా అనే విషయాలను సంబధిత అధికారులను కోరగా వారు రాస్తే రాయండి లేదంటే లేదు అని మీడియాకి సరైన సమాచారం కూడా ఇవ్వకుండా సమాచారాన్ని దాచే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వ లక్ష్యానికి గండి కొట్టే ప్రయత్నంలో అధికారులు. మండల వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల అమలు మండల అధికారులు ఇలా తుతూ మంత్రంగా నిర్వర్తిం చడం జరగడం పట్ల మండల వ్యాప్తంగా సర్వత్ర విమర్శలు తలెత్తుతున్నాయి.రైతు వేదిక అంతా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తప్ప వేరే వారు కానరాలేదు కొసమెరుపు ఏమిటి అంటే ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులతో అక్కడున్న అధికారులు పంపినీ చేయించడం పట్ల ఇది ప్రభుత్వ పథకమా లేక కాంగ్రెస్ నాయకుల పథకమా అని అక్కడికి వచ్చిన ప్రజలు లబ్ధిదారులు ఆశ్చర్య పోయారు. ప్రభుత్వ ఇండ్లు పత్రాల మంజూరు కార్యక్రమంలో మండల అధికారులు అవలభించిన తీరు సర్వత్ర విమర్శలకు తావిచ్చింది కాబట్టి ఇలాంటి అధికారుల వ్యవహార శైలి పట్ల పై అధికారులు పరిశీలించి చర్య తీసుకోవాలి అని మండల ప్రజలు కోరడమైనది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ తిరుపతిరెడ్డి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఓరుగంటి భారతి దేవి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## లోక కళ్యాణార్థం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



లోకకళ్యాణార్థం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు రాచ విద్యాసాగర్ గురుస్వామి అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 5, 6న కరీంనగర్ వాస్తవ్యులు మయూర గిరి పీఠాధితులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ శ్రీ నమలికొండ రమణచార్య స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ అనంతలక్ష్మీ సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విగ్నేశ్వర పూజ పుణ్యవచనం రక్షా బంధన్ అగ్నిప్రతిష్ట శాంతి బాట మూల మంత్ర మూర్తి మంత్ర బోనాలు, ప్రతిష్ట మూర్తులకు జలాధివాసం ఫల పుష్ప షయాదివాసములు నిర్వహించి మహా పూర్ణాహుతి హెూమం, సామూహిక సత్యనారాయణ వ్రతములు నిర్వహించునట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్,ఆలయ ధర్మకర్త ప్రయాకర్ రావు, మధుసూదన్, సుంకనపల్లి మధులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన, వినతి పత్రం అందజేత**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



రైతులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడే రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు దాదాపు 18నెలలు కావస్తున్న నెరవేర్చ లేదన్నారు. సన్నారకం వడ్లకు క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది రబి ఖరీఫ్ ప్రస్తుత ఖరీఫ్ పంటలకు రైతు భరోసా ఎకరాకు రూ. 6వేల చొప్పున మూడు పంటలకు గాను 18వేల రూపాయలు బాకీ ఉన్నారని, వెంటనే చెల్లించాలని, రైతు కూలీలకు రూ. 12 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాకపోతే క్షమాపణ చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోడె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట అశోక్ నాగరాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ తొట్ల మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఎలేందర్ దేవేందర్ యాదవ్ ప్రశాంత్ రావు నరేష్ స్వామి దేవరాజ్ మోహన్ నర్సింలు రాజు రామచంద్రం ప్రభాకర్ నవీన్ అంజన్ రావు సంతోష్ శ్రీనివాస్ ఎల్లం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చెయ్యొద్దు

**- ఎం.పి.ఓ మలహరి**

**సూర్య,లింగంపేట్**

వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయకుండా వేగవంతంగా ఇండ్లను పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీఓ మలహరి సూచించారు. బుధవారం లింగంపేట్ మండలంలోని రాంపూర్, జల్దిపల్లి గ్రామాలను సందర్శించి ఇద్దరమ్మ ఇండ్లు, కంపోస్ట్ షెడ్,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మార్కౌట్ ఇచ్చి 100 శాతం పనులు పూర్తయ్యేల చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు మమత, ప్రియాంకలున్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ సస్పెన్షన్

**- అనైతిక చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు**

**- ఇప్పటివరకు ఆరుగురు పోలీసులపై వేటు**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి**

**సూర్యకామారెడ్డి / నిజాంసాగర్**

కామారెడ్డి జిల్లా ఎస్పీ మరో పోలీస్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు వేశారు. నిజాం సాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మోహన్ సింగ్ సస్పెండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ మోహన్ సింగ్ పాల్పడుతున్నారని విధులు నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఇప్పటివరకు ఆరుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు వేశారు. కామారెడ్డి రాజేష్ చంద్ర సస్పెన్షన్ వేటు వేసిన వారిలో ఇద్దరు ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్లు హెూంగార్డు తదితరులు ఉన్నారు. నిజామ్ సాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఎస్. మోహన్ సింగ్, అనైతిక ప్రవర్తన, పోలీసు ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే చర్యలకు పాల్పడుతున్నాడని ఉత్తరువులలో పేర్కొన్నారు. కానిస్టేబుల్ తన విధుల పట్ల నిర్లక్ష్యముగా ప్రవర్తిస్తున్నాడని అభియోగాలపై జిల్లా ఎస్పీ దృష్టికి రావడముతో కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా యస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

## టి యు డబ్ల్యూజే ( ఐజెయు) కామారెడ్డి జిల్లా శాఖ నుతన సభ్యత్వం ప్రారంభం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(TUWJ) ఐజేయు అనుబంధ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు వేణుగోపాలాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లతీఫ్, జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ముదాం శంకర్ పటేల్ సభ్యత్వం నమోదును ప్రారంభించారు. అనంతరం పలువురు జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, లతీష్ అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజేష్, శివ, శ్రీనివాస్, చందు, అన్వర్, శ్రీనివాసరెడ్డి, సురేష్ ముధం వెంకటేశ్వర్లు, శశిధర్, ఆశన్న, రజాక్, మాజీద్ ఐ జే యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అదృశ్యం

**సూర్య మాక్లూర్**

విద్యార్థిని అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం నర్సింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తన తల్లికి ఆరోగ్యం బాగాలేనందున గత నెల 29న,ఇంటికి వెళున్నానని వెళ్ళగా అదృశ్యమైంది. కళాశాల సిబ్బంది పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



సైబర్ నేరాల పట్ల మహిళా సమైక్య సభ్యులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బంది రేణుక మహిళా సభ్యులకు సూచించారు. మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ మహిళా సమైక్య సభ్యులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అపరిచిత ఓటిపిలు వస్తే ఓపెన్ చేయవద్దని, ఆధార్ బ్యాంక్ ఖాతా వివరాలు, పాన్ కార్డు వివరాలు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఐకెపి ఏపియం శ్రీనివాస్, గ్రామ స్వరాజ్ శిక్షకురాలు సునీత, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మాక్లూర్**

మండలంలోని దుర్గానగర్ గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కో ఆర్డినేటర్ గంగారాంనాయక్ తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు,రెండులో 03,మూడవ తరగతిలో 04, ఐదవ తరగతిలో 01 పై విధంగా ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల ఎస్టి విద్యార్థులకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మిగిలిన సీట్లకు ఇతర మండలాల విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని సూచించారు.